
క్రైస్తవ మాసపత్రిక

# కృపా వాక్యము




అక్టోబరు

2025

Editor:

**Dr. K.G. Kumar,** Founder, President & Director, Preachers Training Schools

ఈ సంచికలో . . .


1. క్రీస్తునందు మృతులైనవారు సజీవులగుదురు - కె.జి. కుమార్

2. నీవు నులివెచ్చని క్రైస్తవునిగా ఉండకు - పి. చంద్రశేఖర్

3. ఎవని యొద్దకు వెళ్లుదుము? - డి. శ్రీధరరావు

4. ఓ జీవన నేస్తమా జాగ్రత్త ! - 144 - కె. సంధ్యారాణి



## OWNERSHIP INFORMATION:

| | | |
|---|---|---|
| Publisher | : | Dr. K.G. Kumar |
| Printer | : | Mr. G. Venkateswarao |
| Owner | : | Dr. K.G. Kumar |
| Printing Press | : | Near Pindala Tank<br>Jawahar Street<br>Kakinada-533003 |
| Place of Publication | : | Turangi, Kakinada-533 016<br>D.No.7-113, Ravindranagar,<br>Turangi, Kakinada-533 016,<br>E.G.Dist., A.P., |
| Periodicity of Publication & Language | : | Monthly, Telugu & English |
| Nationality | : | Indian |

సింగిల్ కాపీ : 20/- సంవత్సరపు చందా : 200/- జీవితకాలపు చందా : 1500/-

మీచందాను ఈ దిగువ బ్యాంకు అకౌంట్కైనను పంపవచ్చును

**ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ**

RTGS Code: SIBL0000126 , అకౌంట్ నెం. 0126053000006977

ఫోన్ పే నెం. 9441754711

కృపావాక్యము మాసపత్రిక కావలసినవారు చందా పంపవలసిన చిరునామా



ఎడిటర్, కృపావాక్యము cell: 9849031095, 9441754711
రవీంద్రనగర్, తూరంగి
కాకినాడ-533016, తూ.గో.జిల్లా, ఆం.ప్ర., ఫోన్: 2342125
Email: kedarisetti_2000@yahoo.com
Website: www.preacherstrainingschool.in

క్రైస్తవవార్తమానము

CHURCH OF CHRIST

Pleading for the Unity of Brotherhood

క్రీస్తుసంఘము. మత్త. 16:18, ఎఫె. 1:22,23, కొల. 1:18,24, రోమా 16:16

సంపుటి 28 అక్టోబరు 2025 సంచిక 10

## క్రీస్తునందు మృతులైనవారు సజీవులగుదురు

క్రీస్తు మృతులలోనుండి లేపబడి యున్నాడని ప్రకటింపబడుచుండగా మీలో కొందరు-మృతుల పునరుత్థానము లేదని యెట్లు చెప్పుచున్నారు? మృతుల పునరుత్థానము లేనియెడల, క్రీస్తుకూడ లేపబడి యుండలేదు. మరియు క్రీస్తు లేపబడి యుండని యెడల మేము చేయు ప్రకటన వ్యర్థమే, మీ విశ్వాసమును వ్యర్థమే. దేవుడు క్రీస్తును లేపెనని, ఆయననుగూర్చి మేము సాక్ష్యము చెప్పియున్నాము గదా? మృతులు లేపబడనియెడల దేవుడాయనను లేపలేదు గనుక మేమును దేవుని విషయమై అబద్ధపు సాక్షులముగా అగపడుచున్నాము. మృతులు లేపబడని యెడల క్రీస్తుకూడ లేపబడలేదు. క్రీస్తు లేపబడని యెడల మీ విశ్వాసము వ్యర్థమే, మీరింకను మీ పాపములలోనే యున్నారు. <u>అంతేకాదు, క్రీస్తునందు నిద్రించిన వారును నశించిరి. ఈ జీవితకాలములోమట్టుకే మనము క్రీస్తునందు నిరీక్షించువారమైన యెడల మనుష్యులందరికంటె దౌర్భాగ్యులమై యుందుము. 1 కొరి. 15:12-19</u>

అపవిత్రములైన ముసలమ్మ ముచ్చటలను విసర్జించి, దేవభక్తి విషయములో నీకు నీవే సాధకము చేసికొనుము. శరీరసంబంధమైన సాధకము కొంచెముమట్టుకే ప్రయోజనకరమవునుగాని దైవభక్తి యిప్పటి జీవము విషయములోను రాబోవు జీవము విషయములోను వాగ్దానముతో కూడినదైనందున అది అన్ని విషయములలో ప్రయోజనకరమవును. 1 తిమో. 4:7-8

యెహోవా భక్తుల మరణము ఆయన దృష్టికి విలువగలది. కీ. 116:15

నా ఆయుష్కాలము ఎంత కొద్దిదో జ్ఞాపకము చేసికొనుము ఎంత వ్యర్థముగా నీవు నరులనందరిని సృజించి యున్నావు. మరణమును చూడక బ్రదుకు నరుడెవడు? పాతాళముయొక్క వశము కాకుండ తన్నుతాను తప్పించుకొనగల వాడెవడు? కీ. 89:47,48

అందుకు యేసు వారితో ఇట్లనెను- మనుష్యకుమారుడు మహిమపొందవలసిన గడియ వచ్చియున్నది. గోధుమగింజ భూమిలో పడి చావకుండిన యెడల అది ఒంటిగానే యుండును; అది చచ్చినయెడల విస్తారముగా ఫలించును. తన ప్రాణమును ప్రేమించువాడు దానిని పోగొట్టుకొనును; ఈ లోకములో తన ప్రాణమును ద్వేషించువాడు నిత్యజీవార్థమై దాని కాపాడుకొనునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. ఒకడు నన్ను సేవించినయెడల నన్ను వెంబడింపవలెను; అప్పుడు నేను ఎక్కడ ఉందునో అక్కడ నా సేవకుడును ఉండును; ఒకడు నన్ను సేవించిన యెడల నా తండ్రి అతని ఘనపరచును. ఇప్పుడు నా ప్రాణము కలవరపడుచున్నది; నేనేమందును? తండ్రీ, యీ గడియ నాకు తటస్థింపకుండ నన్ను తప్పించుము; అయినను ఇందుకోసరమే నేను ఈ గడియకు వచ్చితిని. యోహా. 12:23-27

మార్త యేసు వచ్చుచున్నాడని విని ఆయనను ఎదుర్కొన వెళ్లెను గాని మరియ యింటిలో కూర్చుండియుండెను. మార్త యేసుతో- ప్రభువా, నీవిక్కడ ఉండినయెడల నా సహోదరుడు చావకుండును. ఇప్పుడైనను నీవు దేవుని ఏమడిగినను దేవుడు నీకనుగ్రహించునని యెరుగుదుననెను. యేసు- నీ సహోదరుడు మరల లేచునని ఆమెతో చెప్పగా మార్త ఆయనతో- అంత్యదినమున పునరుత్థానమందు లేచునని యెరుగుదుననెను. అందుకు యేసు- నేనే పునరుత్థానమును జీవమునై యున్నాను; నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రదుకును; బ్రదికి నాయందు విశ్వాసముంచు ప్రతివాడును ఎన్నటికిని చనిపోడు. ఈ మాట నమ్ముచున్నావా అని ఆమెనడిగెను. ఆమె- అవును ప్రభువా, నీవు లోకమునకు రావలసిన దేవుని కుమారుడవైన క్రీస్తువని నమ్ముచున్నానని ఆయనతో చెప్పెను.యోహా. 11:20-27

అందుకు సీమోను పేతురు-నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువని చెప్పెను. అందుకు యేసు-సీమోను బర్‌యోనా, నీవు ధన్యుడవు, పరలోకమందున్న నా తండ్రి

ఈ సంగతి నీకు బయలుపరచెనేకాని నరులు నీకు బయలుపరచలేదు. మరియు నీవు పేతురువు; ఈ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళలోకద్వారములు దానియెదుట నిలువనేరవని నేను నీతో చెప్పుచున్నాను. మత్త. **16:16-18**

ప్రభువైన క్రీస్తు మరణము లేకుండా మానవ పాపక్షమాపణ జరుగదు. నిత్యజీవము ఉండదు. సహోదరులారా, నిరీక్షణలేని యితరులవలె మీరు దు:ఖపడకుండు నిమిత్తము, నిద్రించుచున్న వారిని గూర్చి మీకు తెలియకుండుట మాకిష్టము లేదు. యేసు మృతిపొంది తిరిగి లేచెనని మనము నమ్మినయెడల, అదే ప్రకారము యేసునందు నిద్రించినవారిని దేవుడాయనతో కూడ వెంటబెట్టుకొని వచ్చును. మేము ప్రభువుమాటనుబట్టి మీతో చెప్పునదేమనగా, ప్రభువు రాకడవరకు సజీవులమై నిలిచియుండు మనము నిద్రించినవారికంటె ముందుగా ఆయన సన్నిధి చేరము. ఆర్భాటముతోను, ప్రధానదూతశబ్దముతోను, దేవుని బూరతోను పరలోకమునుండి ప్రభువు దిగివచ్చును; క్రీస్తునందుండి మృతులైనవారు మొదట లేతురు. ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితోకూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘములమీద[1] కొనిపోబడుదుము. కాగా మనము సదాకాలము ప్రభువుతోకూడ ఉందుము. కాబట్టి మీరు ఈ మాటలచేత ఒకనినొకడు ఆదరించుకొనుడి.1 థెస్స. **4:13-18**

సహోదరులారా, ఆ కాలములను గూర్చియు ఆ సమయములనుగూర్చియు మీకు వ్రాయనక్కరలేదు. రాత్రివేళ దొంగ ఏలాగు వచ్చునో ఆలాగే ప్రభువు దినము వచ్చునని మీకు బాగుగా తెలియును. లోకులు-నెమ్మదిగా ఉన్నది, భయమేమియులేదని చెప్పుకొనుచుండగా, గర్భిణి స్త్రీకి ప్రసవవేదన వచ్చునట్లు వారికి ఆకస్మికముగా నాశనము తటస్థించును గనుక వారెంత మాత్రమును తప్పించుకొనలేరు. సహోదరులారా, ఆ దినము దొంగవలె మీ మీదికి వచ్చుటకు మీరు చీకటిలో ఉన్నవారుకారు. మీరందరు వెలుగు సంబంధులును పగటి సంబంధులునై యున్నారు; మనము రాత్రివారము కాము, చీకటివారము కాము. కావున ఇతరులవలె నిద్రపోక మెలకువగా ఉండి మత్తులముకాక యుందము. నిద్రపోవువారు రాత్రివేళ నిద్రపోవుదురు, మత్తుగా ఉండువారు రాత్రివేళ మత్తుగా ఉందురు. మనము పగటివారమై యున్నాము గనుక మత్తులమై యుండక, విశ్వాస

ప్రేమలను కవచము, రక్షణనిరీక్షణయను శిరస్త్రాణమును ధరించుకొందము. ఎందుకనగా మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా రక్షణ పొందుటకే దేవుడు మనలను నియమించెను గాని ఉగ్రతపాలగుటకు నియమింపలేదు. మనము మేలుకొనియున్నను నిద్రపోవుచున్నను తనతోకూడ జీవించునిమిత్తము ఆయన మనకొరకు మృతిపొందెను.1 థెస్స. 5:1-10

సహోదరులారా, నేను చెప్పునది ఏమనగా రక్తమాంసములు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొన నేరవు; క్షయత అక్షయతను స్వతంత్రించుకొనదు ఇదిగో మీకు ఒక మర్మము తెలుపుచున్నాను; మనమందరము నిద్రించముగాని నిమిషములో, ఒక రెప్పపాటున కడబూర మ్రోగగానే మనమందరము మార్పు పొందుదుము. బూర మ్రోగును; అప్పుడు మృతులు అక్షయులుగా లేపబడుదురు, మనము మార్పు పొందుదుము. క్షయమైన యీ శరీరము అక్షయతను ధరించుకొనవలసి యున్నది; మర్త్యమైన యీ శరీరము అమర్త్యతను ధరించుకొనవలసియున్నది. ఈ క్షయమైనది అక్షయతను ధరించుకొనినప్పుడు, ఈ మర్త్యమైనది అమర్త్యతను ధరించుకొనినప్పుడు, విజయమందు మరణము మ్రింగివేయబడెను అని వ్రాయబడిన వాక్యము నెరవేరును. ఓ మరణమా, నీ విజయమెక్కడ? ఓ మరణమా, నీ ముల్లెక్కడ? మరణపుముల్లు పాపము; పాపమునకున్న బలము ధర్మశాస్త్రమే. అయినను మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక. కాగా నా ప్రియ సహోదరులారా, మీ ప్రయాసము ప్రభువునందు వ్యర్థముకాదని యెరిగి, స్థిరులును, కదలనివారును, ప్రభువు కార్యాభివృద్ధియందు ఎప్పటికిని ఆసక్తులునై యుండుడి.1 కొరి. 15:50-58

పైనున్న వాటిమీదనే గాని, భూసంబంధమైన వాటిమీద మనస్సు పెట్టుకొనకుడి, ఏలయనగా మీరు మృతిపొందితిరి, మీ జీవము క్రీస్తుతో కూడా దేవునియందు దాచబడియున్నది. మనకు జీవమైయున్న క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీరును ఆయనతోకూడ మహిమయందు ప్రత్యక్షపరచబడుదురు కావున భూమిమీదనున్న మీ అవయవములను, అనగా జారత్వమును, అపవిత్రతను, కామాతురతను, దురాశను, విగ్రహారాధనయైన ధనాపేక్షను చంపివేయుడి. వాటివలన దేవుని ఉగ్రత అవిధేయుల మీదికి వచ్చును. పూర్వము వారిమధ్య జీవించినప్పుడు మీరును

వీటిని అనుసరించి నడుచుకొంటిరి. ఇప్పుడైతే మీరు, కోపము, ఆగ్రహము, దుష్టత్వము, దూషణ, మీనోట బూతులు అను వీటినన్నిటిని విసర్జించుడి. ఒకనితో ఒకడు అబద్ధమాడకుడి; ఏలయనగా ప్రాచీన స్వభావమును దాని క్రియలతో కూడ మీరు పరిత్యజించి జ్ఞానము కలుగు నిమిత్తము దానిని సృష్టించినవాని పోలిక చొప్పున నూతనపరచబడుచున్న నవీనస్వభావమును ధరించుకొనియున్నారు. కొల. 3:2-10

మన పౌరస్థితి పరలోకమందున్నది; అక్కడనుండి ప్రభువైన యేసుక్రీస్తు అను రక్షకుని నిమిత్తము కనిపెట్టుకొని యున్నాము. సమస్తమును తనకు లోపరచుకొనజాలిన శక్తినిబట్టి ఆయన మన దీనశరీరమును తన మహిమగల శరీరమునకు సమరూపము గలదానిగా మార్చును.ఫిలి. 3:20-21

భూమిమీద మన గుడారమైన యీ నివాసము శిథిలమైపోయినను, చేతిపనికాక దేవునిచేత కట్టబడినదియు నిత్యమైనదియునైన నివాసము పరలోకమందు మనకున్నదని యెరుగుదుము. మనము దిగంబరులము కాక వస్త్రము ధరించుకొనినవారముగా కనబడుదుము. కాబట్టి పరలోకమునుండి వచ్చు మన నివాసము దీనిపైని ధరించుకొన నపేక్షించుచు దీనిలో మూల్గుచున్నాము. ఈ గుడారములోనున్న మనము భారము మోసికొని మూల్గుచున్నాము. ఇది తీసివేయవలెనని కాదు గాని మర్త్యమైనది జీవముచేత మ్రింగివేయబడునట్లు, ఆ నివాసమును దీనిపైని ధరించుకొన గోరుచున్నాము. దీని నిమిత్తము మనలను సిద్ధపరచినవాడు దేవుడే, మరియు ఆయన తన **ఆత్మ** అను సంచకరువును మనకనుగ్రహించి యున్నాడు. వెలి చూపువలన కాక విశ్వాసమువలననే నడుచుకొను చున్నాము. గనుక ఈ దేహములో నివసించుచున్నంతకాలము ప్రభువునకు దూరముగా ఉన్నామని యెరిగి యుండియు, ఎల్లప్పుడును ధైర్యముగలవారమై యున్నాము. ఇట్లు ధైర్యము గలిగి యీ దేహమును విడిచిపెట్టి ప్రభువునొద్ద నివసించుటకు ఇష్టపడుచున్నాము. కావున దేహమందున్నను దేహమును విడిచినను, ఆయనకిష్టులమై యుండవలెనని మిగుల ఆపేక్షించుచున్నాము. ఎందుకనగా తాను జరిగించిన క్రియల చొప్పున, అవి మంచివైనను సరే చెడ్డవైనను సరే, దేహముతో జరిగించిన వాటి ఫలమును ప్రతివాడును పొందునట్లు మనమందరమును క్రీస్తు న్యాయపీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును. 2 కొరి. 5:1-10

మనమందరమును ముసుకు లేని ముఖముతో ప్రభువుయొక్క మహిమను అద్దమువలె ప్రతిఫలింపజేయుచు, మహిమనుండి అధికమహిమను పొందుచు, ప్రభువగు **ఆత్మచేత** ఆ పోలికగానే మార్చబడుచున్నాము. 2 కొరి. 3:18

## నీవు నులివెచ్చని క్రైస్తవునిగా ఉండకు

పి. చంద్రశేఖర్, M.A., B.D.
PT School 9666526240

ప్రభువునందు ప్రియమైన కృపావాక్యము పాఠకులకు ప్రేమపూర్వక వందనములు. క్రైస్తవుడు అను పదము క్రొత్త నిబంధనలో మూడు పర్యాయములు కలదు. "మొట్టమొదట అంతియొకయలో శిష్యులు క్రైస్తవులనబడిరి'' (అపొ.కా. 11:26). "అందుకు అగ్రిప్ప-ఇంత సులభముగా నన్ను క్రైస్తవుని చేయజూచుచున్నావే అని పౌలుతో చెప్పెను'' (అపొ.కా. 26:28). ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ అనుభవించిన యెడల అతడు సిగ్గుపడక, ఆ పేరునుబట్టియే దేవుని మహిమపరచ వలెను (1 పేతు. 4:16).

క్రైస్తవ్యం అనేది మతము కాదు జీవన విధానము అని ఏ వ్యక్తి అయితే నమ్ముతాడో ఇతరులపట్ల ప్రేమను చూపిస్తూ ప్రతికారం, ఈర్ష్య, అసూయ, ద్వేషం లేకుండా జీవిస్తాడో అతడే నిజమైన క్రైస్తవుడు. "లవొదికయలో ఉన్న సంఘపు దూతకు ఈలాగు వ్రాయుము ఆమెన్ అనువాడును నమ్మకమైన సత్యసాక్షియు దేవుని సృష్టికి ఆదియునైనవాడుచెప్పు సంగతులేవనగా నీ క్రియలను నేనెరుగుదును. నీవు చల్లగానైనను వెచ్చగానైనను లేవు; నీవు చల్లగానైనను వెచ్చగానైనను ఉండిన మేలు. నీవు వెచ్చగానైనను చల్లగానైనను ఉండక, నులివెచ్చనగా ఉన్నావు గనుక నేను నిన్ను నా నోటనుండి ఉమ్మివేయ నుద్దేశించుచున్నాను'' (ప్రక. 3:14-16). ప్రకటన గ్రంథమందు వివరించబడిన ఏడు సంఘములలో నీ లవొదికయ ఒకటి. ఈ పట్టణము క్రీ.పూ. 250 సంవత్సరములో సిరియా రాజైన రెండవ అంతియోకస్ చిన్న ఆసియాలో లైకస్ నదీ తీరమున ఈ పట్టణాన్ని నిర్మించి తన భార్య లయోడస్ లేక లవొదీస్ (LAODICE) పేరు ఈ పట్టణానికి పెట్టాడు. కాలక్రమేణా లయోడస్‌ను

లవొదికయ అని ప్రజలు పిలువసాగిరి. కొంత కాలానికి అతడు భార్యను విషం యిచ్చి చంపాడు. లవొదికయ సంఘము పౌలు సహచరుడు కొలస్సీయుడైన ఎపఫ్రావలన స్థాపించబడెను (కొల. 4:13).

రోమా చెఱనుండి పౌలు లవొదికయలో ఉన్న స్థానిక క్రీస్తు సంఘమునకు మరియు కొలస్సీ సంఘమునకు కొన్ని పత్రికలు వ్రాసి పంపెను (కొల. 4:13-16, 2:1-2). కొలస్సీ పట్టణం హియెరాపొలి ప్రాంతానికి సమీపంలో లవొదికయ పట్టణం ఉన్నందున పౌలు తనయొక్క పత్రికలను చదివించుకొనుమని చెప్పెను.

## I. <u>లవొదికయ పట్టణముయొక్క విశిష్టత</u>:-

1) ఈ పట్టణమునందు అందరు బహుసంపన్నులే
2) నల్లకాకి రంగులో ఉండే ఉన్ని దుస్తుల తయారీ కేంద్రము గలదు. అనగా వస్త్రపరిశ్రమలు
3) మరియు ఇచ్చటి ప్రజలు తివాచీలు (CARPETS) కూడా తయారు చేయుచుండిరి.
4) ఈ పట్టణములో ఒక వైద్య విద్యాకేంద్రము యుండేది. కంటి జబ్బులకు తగిన మందు తయారుచేయుచుండిరి. ఆ మందు పేరు (Phygrain Powder)
5) చెవి మందుకును లవొదికయ ప్రసిద్ధి చెందినది. కాటుక తయారుచేయు పరిశ్రమ కలదు.
6) లవొదికయలో వేడి నీటి ఊటలు ఉండెడివి (Zestos) మరుగుచున్న నీళ్ళు మరియు కొలస్సయిలో చల్లటి నీటి ఊటలు ఉండెడివి.
7) ఆరోగ్య సంబంధమైన జలధారలు ఆ పట్టణములో ఉండెడివి.

## II. <u>లవొదికయ సంఘముయొక్క పరిస్థితి</u>:-

లవొదికయ క్రీస్తు సంఘమును క్రీస్తు అభినందించలేదు. ఇది ఒక రకముగా ఆలోచించినచో మృతసంఘము. అన్నిటికంటె బాగా పాడైపోయిన సంఘము. తుయతైరలో కనీసం కొందరైనా విశ్వాసులు ఉన్నారు. సార్దీస్‌లో తమ వస్త్రములను మలినము చేసుకొనని కొందరైనా ఉన్నారు (ప్రక. 2:18-19, 3:4).

లవొదికయలో ఉన్నవారి క్రియలను నేను నెరుగుదునని క్రీస్తు చెప్పెను (ప్రక. 3:14). వారు వెచ్చగానైనను, చల్లగానైనను లేరు నులివెచ్చగా నున్నారు. నీవు చల్లగానైనను వెచ్చగానైనను ఉండిన మేలని క్రీస్తు చెప్పెను. వారు విశ్వాసులుగా నైనను (రక్షింపబడినవారు) అవిశ్వాసులుగానైనను (భక్తిహీనులుగా) లేరు. నులివెచ్చని స్థితిలో ఉన్నారు. లవొదికయ సంఘమును మెచ్చుకొనదగు లక్షణము ఒక్కటియు లేదు. "నీవు వెచ్చగానైనను చల్లగానైనను ఉండక, నులివెచ్చనగా ఉన్నావు గనుక నేను నిన్ను నా నోటనుండి ఉమ్మివేయ నుద్దేశించుచున్నాను" (ప్రక. 3:16). లవొదికయవారు నులివెచ్చనగా ఉండాలని ప్రభువు కోరుకొనలేదు. మనము సత్క్రియలయందు ఆశక్తి కలిగియుండవలెనని యేసు కోరుచున్నాడు (తీతు 2:13-14). "దేవుని ఎరుగుదుమని వారు చెప్పుకొందురు గాని, అసహ్యులును అవిధేయులును ప్రతి సత్కార్యము విషయము భ్రష్టులునై యుండి, తమ క్రియలవలన ఆయనను ఎరుగమన్నట్టున్నారు" (తీతు 1:16).

"నీవు దౌర్భాగ్యుడవును దిక్కుమాలిన వాడవును దరిద్రుడవును గ్రుడ్డివాడవును దిగంబరుడవునై యున్నావని యెరుగక- నేను ధనవంతుడను, ధనవృద్ధి చేసియున్నాను, నాకేమియు కొదువలేదని చెప్పుకొనుచున్నావు" (ప్రక. 3:17).

III. <u>**లవొదికయులకు ధనవంతులమనే గర్వం కలదు**</u>:- "నాశనమునకు ముందు గర్వము నడచును" అను దేవుని వాక్యమును మరచిపోయిరి (సామె. 16:18). ప్రస్తుత దినములలో ధనవంతులైన కొందరు క్రైస్తవులు, మరియు సువార్తికులు, ఆత్మల సంపాదన ప్రక్కనపెట్టి ఆస్తుల సంపాదనలో మునిగి తేలుతున్నారు. ఎదోమును గురించి ప్రభువగు యెహోవా సెలవిచ్చునది "అత్యున్నతమైన పర్వతములమీద ఆసీనుడవై యుండి కొండ సందులలో నివసించువాడా-నన్ను క్రిందికి పడద్రోయగలవాడెవడని అనుకొనువాడా, నీ హృదయపు గర్వముచేత నీవు మోసపోతివి" (ఓబద్యా 1:3). "ఇహమందు ధనవంతులైనవారు గర్విష్టులు కాక, అస్థిరమైన ధనమునందు నమ్మికయుంచక, సుఖముగా అనుభవించుటకు సమస్తమును మనకు ధారాళముగ దయచేయు దేవునియందే నమ్మిక యుంచుడని ఆజ్ఞాపించుము. వారు వాస్తవమైన జీవమును సంపాదించుకొను నిమిత్తము, రాబోవు కాలమునకు మంచి పునాది తమకొరకు వేసికొనుచు,

మేలుచేయువారును, సత్క్రియలు అను ధనము గలవారును, ఔదార్యము గలవారును, తమ ధనములో ఇతరులకు పాలిచ్చువారునై యుండవలెనని వారికి ఆజ్ఞాపించుము" (1 తిమో. 6:17-19, మత్త. 6:19-20, లూకా 12:19-20, మార్కు 4:19).

| | |
|---|---|
| 1) భౌతికముగా శ్రీమంతులు | - ఆత్మీయముగా దౌర్భాగ్యులు, దిక్కుమాలినవారు జాలిగొలిపే స్థితి |
| 2) భౌతికముగా ధనవంతులు | - ఆత్మీయముగా దరిద్రులే |
| 3) భౌతికముగా మంచి కన్ను దృష్టి గలవారు | - ఆత్మీయముగా గ్రుడ్డివారు దేవుని యెడల, ఇతరుల యెడల తమ బాధ్యతలను చూడనివారు |
| 4) ఖరీదైన రోమా ఉన్ని వస్త్రాలు ధరించగల స్తోమత గల సంపన్నులు | - ఆత్మీయముగా వస్త్రములు లేని దిగంబరులు అనగా క్రీస్తు లక్షణములు లేనివారు |

స్ముర్నలో యున్న సంఘము పేదవారు కాని ఆత్మీయముగా వారు ధనవంతులు

ప్రక. 3:18 "నీవు ధనవృద్ధి చేసికొనునట్లు అగ్నిలో పుటము వేయబడిన బంగారమును," లవొదికయ సంఘము అగ్నివంటి శ్రమలచే శుద్ధి చేయబడలేదు మన క్రియలు అగ్నిచేత పరీక్షించబడవలెను (1 కొరి. 3:12 -15).

## IV. ప్రభువు లవొదికయులకు ఇచ్చిన సలహా:- (ప్రక. 3:18)

ఎ) వారు అగ్నిలో పుటము వేయబడిన బంగారమును ఆయనయొద్ద కొనాలి "యెహోవా మాటలు పవిత్రమైనవి. అది మట్టి మూసలో ఏడుమారులు కరిగి ఊదిన వెండియంత పవిత్రములు" (కీ. 12:6). లవొదికయవారు సంపన్న సంఘము గాని ఆత్మీయంగా దరిద్రులు.

బి. నీ దిసమొల సిగ్గు కనబడకుండునట్లు తెల్లని వస్త్రములు ధరించుకొనుటకు ఆయనయొద్ద కొనాలి-లవొదికయలో నల్లని రంగులో ఉన్న ఉన్ని దుస్తుల పరిశ్రమలు ఉండేవి. ప్రక. 7:14 వచనములో "వీరు మహాశ్రమల నుండి వచ్చినవారు; గొఱ్ఱెపిల్ల రక్తములో తమ వస్త్రములను ఉదుకుకొని వాటిని

తెలుపు చేసికొనిరి" (ప్రక. 19:6-8). క్రీస్తు వధువు ధరించే వస్త్రములు నీతిక్రియలనే వస్త్రములు, రక్షణ అనే వస్త్రములు ధరించవలెను. బాప్తిస్మము ద్వారా మీ పాపములు యేసు రక్తములో ఉదుకుకొని క్రీస్తు ఇచ్చు రక్షణ అను తెల్లని వస్త్రములు ధరించుడి.

సి. నీకు దృష్టి కలుగునట్లు నీ కన్నులకు కాటుకను నాయొద్ద కొనుమని నీకు బుద్ధి చెప్పుచున్నాను అని ప్రభువు వారికి చెప్పెను. లవొదికయ కన్నుల కాటుకకు ప్రసిద్ధి చెందినది. వారు ఆత్మీయముగా గ్రుడ్డివారే. నేడు సాతాను క్రైస్తవుల మనోనేత్రములకు గ్రుడ్డితనం కలుగజేస్తాడు (2 కొరి. 4:4, 2 పేతు. 1:9)

## V. క్రీస్తు వారికి చేసిన రెండు వాగ్దానములు:-

1) ప్రభువువారు ఆసక్తి కలిగి మారుమనస్సు పొందవలెనని గద్దించెను. ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపు తీసిన యెడల నేను అతనియొద్దకు వచ్చి అతనితో నేనును, నాతో కూడ అతడును భోజనము చేయుదము. ఆయన వారితో సహవాసము చేయుటకు ఇష్టపడుచున్నారు.

2) "జయించువానిని నాతోకూడ నా సింహాసనమునందు కూర్చుండనిచ్చెదను" (ప్రక. 3:21). క్రైస్తవులు క్రీస్తుయొక్క రాజ్యాధికారాన్ని, శక్తిని ఘనతలో పాలుపుచ్చుకొనెదరు.

ప్రభువు తన్ను ప్రేమించువారిని గద్దించి శిక్షించుచున్నాడు (హెబ్రీ 12:6-9,10). అట్లే మనలను గద్దించి, శిక్షించి దీవించును. కనుక ప్రియమైన పాఠకులారా మీరు నులివెచ్చని స్థితిని విడిచిపెట్టండి. మారుమనస్సు నొంది ప్రభువునకు అనుకూల జీవితము జీవించెదము. నులివెచ్చని క్రైస్తవులవలన సంఘమునకు ప్రయోజనము లేదు. అట్టివారిని ప్రభువు అసహ్యించుకొనుచున్నాడు. తన నోటనుండి ఉమ్మివేయనుద్దేశించు చున్నాడు. కనుక మనస్సు మార్చుకొని మంచి క్రైస్తవ జీవితమును కొనసాగించుడి. అందరికీ వందనములు.

***

# ఎవనియొద్దకు వెళ్లుదుము?

ఓ. శ్రీధరరావు, M.A.,
PT School 9154927278

**మూలవాక్యము:** యోహా. 6:68

**పరిచయము:**

ప్రభువునందు ప్రియమైన కృపావాక్యము పాఠకులకు ప్రభువైన యేసుక్రీస్తు నామమున వందనములు. దేవుని మహాకృపనుబట్టి అందరు బాగున్నారని తలంచుచున్నాము. ముఖ్యముగా నేడు మనము ధ్యానించవలసిన అంశము "ఎవనియొద్దకు వెళ్లుదుము నీవే నిత్యజీవపు మాటలు కలవాడు" అని అపొ॥ పేతురు ప్రభువైన యేసుక్రీస్తుతో చెప్పిన సందర్భము.

ప్రియమైనవారలారా ఈ లోకములో అనేకులు ఇదే సంధిగ్ధంలో ఉన్నారు. విగ్రహముల దగ్గరకా, లోకసంబంధమైన బాబాల దగ్గరకా, మతనాయకుల దగ్గరకు వెళ్లాలా, పుణ్యక్షేత్రాలకు వెళ్ళాలా అనే సంధిగ్ధంలో ఉన్నారు. అలాగునే యేసుక్రీస్తు కూడా తన శిష్యులను ఇదే ప్రశ్న అడిగినారు.

I. **మోషే యొద్దకు వెళ్లుదుమా (యోహా. 1:17):** హెబ్రీ 3:4 మోషే ఇశ్రాయేలీయులకు నాయకుడుగా దేవుడు ఎన్నుకున్నాడు. అయితే మోషే రక్షణ ఇవ్వలేడు పాపములను క్షమించలేడు, నిత్యజీవమును ఇవ్వలేడు. అయితే యేసుక్రీస్తు పాపములను క్షమించగలడు. మోషేకంటే గొప్పవాడు. అయితే యూదులలో అనేకులు మోషే యేసుక్రీస్తుకంటే గొప్పవాడని తలంచిరి. అయితే యేసుక్రీస్తు మోషేకంటే గొప్పవాడని ఈ లోకంలో ఉన్నప్పుడు చెప్పెను కనుక మోషేకంటే క్రీస్తునొద్దకు వెళ్లుట మంచిది.

II. **ఏలియా యొద్దకు వెళ్లుదుమా (1 రాజు. 18:25,36):** ఇశ్రాయేలీయులకు ఎంతో పరిచయమున్న వ్యక్తి, వర్షింపకుండునట్లు ప్రార్థన చేయగా మూడున్నర సం॥ములు వర్షము కురువలేదు (యాకో. 5:17). అతడు ప్రార్థించగా మరల కురిసెను. కనుక అందరు అతనియొద్దకు వెళ్లుదుమా కాదు ఎందుకనగా ఏలియా ప్రవక్త కాని రక్షకుడు కాడు. రక్షకుడు మన ప్రభువైన యేసుక్రీస్తు.

III. **సొలొమోను యొద్దకు వెళ్లుదుమా (12:42)**:- సొలొమోను దావీదు కుమారుడు. దావీదు తరువాత ఇశ్రాయేలీలను పరిపాలించిన రాజు. అయితే జ్ఞానము విషయంలో అంతకు ముందుగాని అతని తరువాత గాని అతనికంటే గొప్పవాడు లేడు. అయితే యేసుక్రీస్తు దేవుని జ్ఞానము అయి యున్నాడు (1 కొరి. 1:31). అందువలన క్రీస్తు యూదులతో ఇదిగో సొలొమోనుకంటే గొప్పవాడు ఇక్కడ ఉన్నాడు అని చెప్పెను. సొలొమోను యొద్దకు కాదు క్రీస్తు నొద్దకు వెళ్లాలి.

IV. **యోనా యొద్దకా? (మత్త. 12:41)**:- యోనా నీనెవె ప్రజలకు రక్షణ సువార్తను ప్రకటించెను. అయితే యోనా ప్రవక్తగా మనము చూచుచున్నాము రక్షకుడు కాడు. నినెవె పట్టణము నాశనము కాకుండ నిమిత్తము దేవుని వాక్కును యోనా ప్రకటించెను. యోనా చేప కడుపులో మూడు రాత్రింబగళ్లు ఉండెను (యోనా 1:17). అలాగునే యేసుక్రీస్తు భూగర్భములో మూడు రాత్రింబగళు ్ల ఉండెను (మత్త. 12:40). అందువలన క్రీస్తు తన ఎదుట ఉన్న యూదులతో యోనాకంటే గొప్పవాడు ఇక్కడ ఉన్నాడు అని చెప్పెను.

V. **బాప్తిస్మము ఇచ్చే యోహాను నొద్దకా? (మత్త. 11:11)**:- స్త్రీలు కనినవారిలో యోహానుకంటే గొప్పవాడు పుట్టలేదని యేసుక్రీస్తు చెప్పెను. అయితే యోహాను రక్షకుడు కాడు. క్రీస్తు మార్గమును సిద్ధపర్చుటకు ముందుగా వచ్చిన ప్రవక్త (మత్త. 3:3-12, మార్కు 8:28). కొందరు యేసుక్రీస్తుని యోహాను అని అనుకున్నారు. అయితే యేసుక్రీస్తు యోహానుకంటే గొప్పవాడు. ఆ సంగతి యోహాను కూడా యేసుక్రీస్తుని ఉద్దేశించి (మత్త. 3:11లో) చెప్పెను.

VI. **అపొస్తలుల నొద్దకా? (మత్త. 10:1-5)**:- యేసుక్రీస్తు పండ్రెండుగురిని అపొస్తలుగా పిలిచి ఏర్పరచెను. వారికి సువార్త బాధ్యతలు అప్పగించెను. సర్వసృష్టికి సువార్తను ప్రకటించి శిష్యులనుగా చేయుడి. తండ్రియొక్కయు, కుమారునియొక్కయు, పరిశుద్ధాత్మ నామములోనికి బాప్తిస్మము ఇవ్వమని ఆజ్ఞాపించెను (మత్త. 28:18-20, మార్కు 16:15-16). వారు బయలుదేరి యేసుక్రీస్తు నామము ప్రచురపర్చిరి. మరి ఏ నామము రక్షణ లేదు అని ప్రకటించిరి. యేసుక్రీస్తు నామము రక్షణ అని చాటించిరి. కనుక వారు

కూడా క్రీస్తునొద్దకు వెళ్లమనెను (అపొ.కా. 4:1,2).

V. **ప్రభువైన యేసుక్రీస్తు నొద్దకు (కీ. 147:5):-** నశించినదానిని వెదకి రక్షించబడుటకు మనుష్య కుమారుడు లోకమునకు వచ్చెను (లూకా 19:10). యేసుక్రీస్తు నొద్దనే మానవుని పాపములకు విమోచన కలుగుచున్నది (అపొ.కా. 2:38). యేసుక్రీస్తులోనే నిత్యజీవము ఉన్నది (యోహా. 14:6, 1 యోహా. 5:11). యేసుక్రీస్తు మాత్రమే పరలోకమునకు మార్గము ఆయన ద్వారానే తప్ప ఎవరు తండ్రియొద్దకు చేరలేడు. అందుకొరకే పేతురు ప్రభువుతో ఎవరియొద్దకు వెళ్లుదుము ప్రభువా నీవే నిత్యజీవపు మాటలు కలవాడు అని చెప్పెను.

ప్రవక్తల యొద్దకు వెళ్లినా, రాజుల యొద్దకు వెళ్లినా అధికారులు, అధిపతులు యొద్దకు వెళ్లిన అందరు యేసుక్రీస్తునొద్దకు రావల్సిందే. ప్రతివాని మోకాలు యేసు నామమునయగునట్లు అన్ని నామములకంటే పై నామమును దేవుడు హెచ్చించెను (ఫిలి. 2:10). మనుష్యులలో మరి ఎవరియొద్దకు వెళ్లినా రక్షణ దొరకదు. క్రీస్తునొద్దకు వస్తే నీకు రక్షణ, పాపక్షమాపణ, నిత్యజీవము దొరుకును. నీవు రక్షణ పొందగోరు చున్నావా క్రీస్తునొద్దకు రమ్ము. ఆయన సువార్తకు లోబడి బాప్తిస్మము పొందుము. అప్పుడు క్రీస్తునొద్దకు వచ్చినవాడవగుదువు.

అందరికి వందనములు

దేవుని కృప సమాధానము తోడై యుండును గాక

# ఓ జీవన నేస్తమా జాగ్రత్త!-143

కె. సంధ్యారాణి, B.A.
పి.టి.స్కూల్

కృపావాక్యము చదువరులకు నా హృదయపూర్వక వందనములు.

ఈ నెల అంశముగా **భక్తిలోని శక్తిని గ్రహించుట** అనే అంశమును గూర్చి నేర్చుకుందాము.

పైకి భక్తిగలవారివలె ఉండియు దాని శక్తిని ఆశ్రయించనివారునై యుందురు. ఇట్టివారికి విముఖుడవై యుండుము (2 తిమోతి 3:5).

ఇచ్చట మనందరికి తెలిసిన విషయమే అపొ॥పౌలుగారు తిమోతికి చెప్పుచున్న మాటలివి. అనగా వీరు గొఱ్ఱెచర్మం ధరించుకున్న తోడేళ్లు అంటే పైకి భక్తి గలవారివలే నటిస్తూ వుంటారు కానీ నిజమైన భక్తిని వీరు కొనసాగించరు. లోకస్తులవలే వీరు జీవిస్తూ వుంటారు. అందుకని ఇట్టివారికి విముఖుడవై అనగా దూరంగా వుండు లేదా వీరితో సహవాసము చేయవద్దు అనే అర్థం వస్తుంది.

చాలామంది ఈ దినములలో పైకి భక్తి వేషము వేస్తూ వుంటారు ఎందుకనగా మనుష్యుల దృష్టిలో వీరు నీతిమంతులుగా, మంచివారుగా కనిపించుట కొరకు ఇలాగున నటిస్తూ వుంటారు. అయితే వారి అసలు స్వభావం ఎవరికి తెలుస్తుంది అనగా వారియొక్క కుటుంబ సభ్యులకు మాత్రమే. బయటవారికి వారి స్వభావం చాలా చక్కగా కనిపిస్తుంది. ఎంతోమంది ఆదివారము ఆరాధన అయిపోయిన తరువాత ఇంటికెళ్లాక దుర్భాషలు ఆడుకొనే భార్యాభర్తలు, తిట్టుకొనేవారు, కొట్టుకొనేవారు వున్నారు. అనగా వీరికి దేవుని జ్ఞానం గాని భయముగాని లేనటువంటి నామకార్థపు క్రైస్తవులు.

అపొ॥పౌలుగారిని మనం చూసినప్పుడు ఆయన వేషధారణతో కూడిన భక్తిని చేయలేదు. మనుష్యులను సంతోషపెట్టాలని ఆయన తలంచలేదు కానీ ఎన్ని కష్టాలు వచ్చినప్పటికిని ఆయన దేవున్ని సంతోషపెట్టే వ్యక్తిగా ఆయన పనిని కొనసాగించే వ్యక్తిగానే వున్నాడు.

'అవును సహోదరులారా, మా ప్రయాసమును కష్టమును మీకు జ్ఞాపకమున్నది గదా. మేము మీలో ఎవనికైనను భారముగా ఉండకూడదని రాత్రింబగళ్లు కష్టము చేసి జీవనము చేయుచు మీకు దేవుని సువార్త ప్రకటించితిమి.

**మేము విశ్వాసులైన మీ యెదుట ఎంత భక్తిగాను, నీతిగాను, అనింద్యముగాను ప్రవర్తించితిమో దానికి మీరు సాక్ష్యులు, దేవుడును సాక్షి (1 థెస్స 2:9,10).**

పౌలుగారు విశ్వాసుల యెదుట ఎలాంటి మాదిరిని కలిగియున్నాడో, ఎంత నీతిగా, భక్తిగా ఆయన తన జీవితాన్ని కొనసాగించాడో మనకు అర్థమవుతుంది. మరి మనము ఎలాంటి సాక్ష్యమును కలిగియున్నాము అటు సంఘములోను, ఇటు కుటుంబములోను మనల్ని చూసినప్పుడు ఇతరులు మనయొద్ద నుంచి ఏమైనా నేర్చుకోగలుగుచున్నారా?

ప్రియులారా మన జీవితాలలో మొదటి స్థానం దేవునికే ఇవ్వాలి. ఆయన పని తరువాతనే మనం ఏ పనినైనా చేపట్టాలి. ఆయన కృప మనపట్ల ఎంత విస్తారముగా వున్నదో ఒక్కసారి ఆలోచన చేయండి. ~~ఈ~~ మధ్యకాలంలో ఎన్నో యాక్సిడెంట్లద్వారా అనేకులు చిన్నవయస్సులోనే చనిపోవుచున్నారు. కారణం వారెవరు కూడా దేవున్ని ఎరిగినటువంటి ప్రజలు కాదు అన్యజనులు. మనం అనేక ప్రయాణాలు చేస్తూనే ఉంటాం కానీ సజీవముగా వున్నాము అంటే కారణం ఆ మహాదేవుడు మనకిచ్చే కాపుదల. ఆయన కాపుదల చేసినప్పుడు, మనల్ని భద్రపరచినప్పుడు మరణం అనేది మనయొద్దకు రాదు.

ప్రియసోదరీ ఎలాంటి భక్తిని మనం కలిగియున్నామో ఒక్కసారి మనం ఆలోచించుకోవాలి. జీవం లేని భక్తిని మనం చేస్తున్నామా లేక జీవంతో కూడిన భక్తిని చేస్తున్నామా?

ఒకవేళ మన భక్తి జీవం లేనిదై నిజమైన భక్తిలోని శక్తిని ఆశ్రయించనిది అయితే అది మృతము. అన్యజనులవలే మనము కూడా నశించిపోతాము. అలాగున కాక మనము నిజమైన శక్తిగలిగిన భక్తిని చేసినప్పుడు ఆ నిత్యజీవమును సంపాదించుకొంటాము అని గుర్తెరిగి ముందుకు సాగుదాం.